ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 23 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓకు భారీ స్పందన

జామ్‌నగర్‌కు చెందిన శ్రీజీ గ్రూప్‌కు అనుబంధ సంస్థ శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ లిమిటెడ్ ఐపీఓకు భారీ స్పందన వచ్చింది. రూ.410.71 కోట్ల విలువైన ఈ పబ్లిక్ ఆఫరింగ్ ఆగస్టు 19న ప్రారంభమై ఆగస్టు 21న ముగిసింది. ఈ ఇష్యూ పూర్తిగా ఫ్రెష్ ఇష్యూ రూపంలో ఉండగా, ఒక్కో షేరు ధరను రూ.240 నుంచి రూ.242 మధ్యగా నిర్ణయించారు. లాట్ సైజ్ 58 షేర్లుగా ఉండటంతో, ఒక రిటైల్ ఇన్వెస్టర్ కనీసం రూ.14,616 పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం, 1.14 కోట్ల షేర్లకు గాను 21.17 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో మొత్తం సబ్‌స్క్రిప్షన్ 18.56 రెట్లు నమోదైంది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

### క్రీడా కార్యక్రమాల్లో అన్ని వర్గాలను
# భాగస్వామ్యం చేయాలి

- జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- సమాజానికి చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి
- క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్

శనివారం నుండి తొమ్మిది రోజులపాటు జాతీయ క్రీడా ఉత్సవాలలో క్రీడాకారులు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసిక్రీడా శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించినంత ఉత్సాహభ రితంగా జాతీయ క్రీడ వేడుకలను 9 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని దానికి అనుగుణంగా అందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన - మిగతా3లో




# చోద్యం చూస్తున్నారా?

- 'బీహార్ ఓట్ల తొలగింపు'లో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదే
- కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు
- బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి.

### 1000 కోట్లకు పైగా
# బిల్లులు పెండింగ్

## 31 అర్ధరాత్రి నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్




- రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి
- గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి.
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద 471 ప్రైవేటు హాస్పిటళ్లు ఉన్నాయి
- వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాలి
- పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించాలి
- తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించకపోతే ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడించింది. ప్రభుత్వం గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇప్పటికే - మిగతా3లో

## పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు

- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య
- భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని
- 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట.. అదే ఏడాది జరిగిన జోధ్‌పూర్ తొక్కిసలాట
- కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదు



# నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..



- జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతా
- తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదు
- ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తా
- బీజేపీలో చేరతాడన్న ప్రచారానికి బ్రేక్ వేసిన డీకే



# ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?

- క్రిమినల్ నేతల బిల్లుపై ప్రధాని మోదీ
- అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించింది
- ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారు
- ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుంది

# పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..



- గోడ దూకి లోపలికి వెళ్లిన చొరబాటుదారుడు
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం
- జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి



### ఇది కదా నాయకత్వం అంటే..
# ఇది కదా ముందు చూపు అంటే..!!

- ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది
- ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు
- నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను టైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు.



# జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?

- అప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేది కాదు
- కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

### ఆర్థిక ప్రణాళికల్లో
# తెలంగాణ టాప్

- అనూహ్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా ప్రణాళికలకు ప్రాధాన్యం
- జీవిత బీమా అనేది పొదుపు, రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని రాష్ట్రంలో 100 శాతం అవగాహన
- వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని 38 శాతం మంది భావిస్తున్నారు
- 87% మంది పొదుపు ప్లాన్లను పరిగణనలోకి తీసుకుంటున్నారు
- ఇవి గ్యారంటీడ్ లంప్‌సమ్ లేదా నెలవారీ ఆదాయాన్ని అందించే ప్లాన్లు




హైదరాబాద్

దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు వేసుకోవడంలో తెలంగాణ ప్రజలు ముందుంటున్నారని ఇన్సూరెన్స్ ఎవేర్‌నెస్ కమిటీ (ఐఏసీ–లైఫ్), ఐఎంఆర్‌బీ కాంటార్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. దీని ప్రకారం రాష్ట్రంలో 94 శాతం మంది జీవితంలో తలెత్తే అనూహ్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా ప్రణాళికలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. జీవిత బీమా అనేది పొదుపు, రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని రాష్ట్రంలో 100 శాతం అవగాహన ఉంది. వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని 38 శాతం మంది భావిస్తున్నారు. సబ్‌సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ 2.0 ప్రచారానికి - మిగతా3లో

# ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?



**గయా:** రాజ్యాంగంలో 130వ అధికరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కుదపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. తమ పదువులు కోల్పోయే రీతిలో ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కుంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇండ్లకు ఇవాళ గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. బీహార్‌ను కీర్తించారు. చాణక్యుడు, చంద్రగుప్తుడు.. ఏలిన ప్రదేశం ఇది అన్నారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయన్నారు. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. ఆ శపథం తీరిందని, ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు.

ఆర్జేడీ పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోదీ ఆరోపించారు. ఎన్నో తరాల ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్జేడీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి విపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహారీ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీఏ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, స్థానిక యువత ఇక్కడే తమ పేరెంట్స్‌తో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..



కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురువారం అసెంబ్లీలో 'నమస్తే సద వత్సలే మాతృభూమి' అంటూ ఆరెస్సెస్ గీతాన్ని ఆలపించాడు. దాంతో ఆయన బీజేపీలో చేరతారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో డీకే ఆ ప్రచారానికి తెరదించారు. తాను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడినని, జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టంచేశారు. డీకే శివకుమార్ శుక్రవారం విధానసౌధలో మీడియాతో మాట్లాడుతూ.. తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదని అన్నారు. తాను నికార్సయిన కాంగ్రెస్ వాడినని వ్యాఖ్యానించారు. తన జీవితం, తన రక్తం అన్నీ కాంగ్రెస్ పార్టీకే అంకితమని చెప్పారు. ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తానని అన్నారు.

ఆరెస్సెస్ గీతం పాడటం గురించి ప్రశ్నించగా.. తాను జనతాదళ్, బీజేపీ గురించి ఎలా అధ్యయనం చేశానో, అలాగే ఆర్ఎస్ఎస్ గురించి కూడా తెలుసుకున్నానని డీకే శివకుమార్ చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీపై తనకు అవగాహన ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తాలూకా, జిల్లా కేంద్రాల్లో విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తూ ఆర్ఎస్ఎస్ తనను ఎలా బలోపేతం చేసుకుంటుందో తనకు తెలుసని చెప్పారు. రాజకీయంగా తమ మధ్య భేదాభిప్రాయాలు ఉండవచ్చునని, కానీ ఒక నాయకుడిగా తన ప్రత్యర్థుల్లో ఎవరు తనకు మిత్రులో, ఎవరు తనకు శత్రువులో తెలుసుకోకుండా ఉండలేను కదా?' అన్నారు. అందుకే తాను ఆర్ఎస్ఎస్ చరిత్రను కూడా చదివానని, కొన్నిసార్లు మన ప్రత్యర్థుల్లో కూడా కొన్ని మంచి లక్షణాలు ఉంటాయని, వాటిని మనం గమనించాలని, తాను అదే చేశానని డీకే శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతల ధర్మస్థల యాత్రపై స్పందిస్తూ.. బీజేపీ ఒక బలహీనపడిన శక్తని, వారు చేస్తున్నదంతా కేవలం రాజకీయమేనని విమర్శించారు. అయితే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌పై ఆరోపణలు చేసిన కార్యకర్త మహేశ్ శెట్టి తిమరోడి అరెస్టును ఆయన సమర్థించారు. రాజకీయాల్లో ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని డీకే అన్నారు. ప్రత్యర్థులైనా సరే వారి ఆత్మగౌరవానికి భంగం కలగకూడదని చెప్పారు. ఈ రోజు వారిపై మాట్లాడిన వారు, రేపు మనపై కూడా మాట్లాడవచ్చునని, కాబట్టి అలాంటి వాటిని సమర్థించకూడదని అన్నారు.

# పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు



**ఇంటర్నెట్‌డెస్క్:** ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విమర్శలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై శుక్రవారం జరిగిన అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ప్రతిపక్షాల విమర్శలను తోసిపుచ్చుతూ భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ అటువంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. పదేళ్లలో.. భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయని.. భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట, అదే ఏడాది జరిగిన జోధ్‌పుర్ తొక్కిసలాట, 2021లో హరిద్వార్, 2013 రతన్‌గఢ్, 2023లో మధ్యప్రదేశ్, 2024 హాథ్రస్ వంటి ఘటనల్లో జరిగిన తొక్కిసలాటల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పుడు భాజపా నేతలు ఏం చేశారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఏడాది జనవరిలో ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధించడాన్ని గర్వంగా భావించి పెద్దమొత్తంలో అభిమానులు రావడంతో చిన్నస్వామి స్టేడియంలో దుర్ఘటన జరిగిందన్నారు. ఒక్కోసారి ప్రజల అంచనాలకు తలవంచాల్సి వస్తుంది కాబట్టి తాము కూడా విజయోత్సవంలో పాల్గొన్నామన్నారు. జూన్‌లో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటన విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ పలువురు ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం అధికారులు, పోలీస్ అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. అయితే ఆర్సీబీ విజయోత్సవ ఈవెంట్‌లో భాగంగా తీవ్ర భద్రతా వైఫల్యం కనిపించిందని గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులను మాత్రమే మోహరించారని, ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌లు లేవని చెప్పింది. ఇందులో పోలీసు యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ వెల్లడించింది. ఇప్పటికే ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ బోర్డు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కర్ణాటక హైకోర్టు కూడా ఈ కేసును విచారిస్తోంది.

# చోద్యం చూస్తున్నారా?







బీహార్ ఓటర్ల తొలగింపు వ్యవహారంలో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు.. ముఖ్యంగా ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల తరపున స్పందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని కోర్టు అభిప్రాయపడింది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడిన అంశంపై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ అంశంపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో.. ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టింది. ఇందులో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ, ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలుగానీ, ఫిర్యాదు గానీ చేయలేదు అని ఈసీ పేర్కొంది.

ఈ క్రమంలో పార్టీల నిష్క్రియతపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "మీరు ఏమి చేస్తున్నారు?.. చోద్యం చూస్తున్నారా? అంటూ రాజకీయ పార్టీలను, ప్రత్యేకించి విపక్షాలను ప్రశ్నించింది. ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదేనని.. కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు వ్యాఖ్యానించింది. బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి. అసలు రాజకీయ నాయకులు ప్రజలకు ఎందుకు దూరంగా ఉన్నారు? అని నిలదీసింది. ఈ కేసులో 12 ప్రధాన రాజకీయ పార్టీలను ఇంప్లీడ్(పక్షాలుగా చేరుస్తూ) చేస్తూ.. పార్టీలు తమ కార్యకర్తలకు ఓటర్ల ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం చేయాలని.. %జుజ×% సూచించిన 11 పత్రాలు లేదంటే ఆధార్ కార్డు ఆధారంగా ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

బీహార్‌లో 65 లక్షల ఓటర్ల తొలగింపుపై ఈసీ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు.. ఆగస్టు 1న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల వివరాలు రాష్ట్రంలోని 38 జిల్లాల ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రచురించాం మరణాలు, ఇతర ప్రాంతాలకు వలస, డూప్లికేట్ నమోదు కారణాలతో తొలగింపు ప్రక్రియ కొనసాగింది భౌతిక ప్రతులను పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించబడ్డాయి. ప్రచారం కోసం పత్రికలు, రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేశాం. ఈ చర్యలు ఆగస్టు 14న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి

**బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై సుప్రీంకోర్టు విచారణ**

బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఎందుకు తొలగించారో.. ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఓటర్ల విశ్వాసాన్ని పొందాలంటే పూర్తి పారదర్శకత అవసరం. తొలగించిన ఓటర్ల బూత్‌వారీగా జాబితా.. తొలగింపు కారణాలతో సహా.. జిల్లా స్థాయిలో పంచాయతీ కార్యాలయాల్లో అలాగే అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అదే సమయంలో.. ఆధార్ కార్డును గుర్తింపు పత్రంగా ఉపయోగించవచ్చు అని కోర్టు గత ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## జర్నలిస్టుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి**

**న్యూఢిల్లీ :** కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ. 60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45 శాతం రాయితీకి సమానం అని, రూ.100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ.55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాల దివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు, విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని, ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైందని, జర్నలిస్టులు ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరవేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నారని, ఈ అంశంపై తాను లోక్‌సభలో ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?



**తిరువనంతపురం:** తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టైన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలి"అని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..



**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతాపరమైన ఉల్లంఘన చోటుచేసుకుంది అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ ప్రాంతంలో ఒక చొరబాటుదారుడు చెట్టు ఎక్కి, గోడ దూకి పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు భవన్ వైపు నుంచి గోడ దూకి కొత్త పార్లమెంట్ భవనానికి చెందిన గరుడ గేట్ వద్దకు చేరుకున్నాడని అధికారులు తెలిపారు. ఆ చొరబాటుదారుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి 2023లో పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు అయిన డిసెంబరు 13న ఆ ఘటన చోటుచేసుకోవడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు ఆ నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

**ఉత్తర్‌ప్రదేశ్ వ్యక్తిగా గుర్తింపు..**

తాజా ఘటనలో పేర్కొన్న నిందితుడిది ఉత్తర్‌ప్రదేశ్. అతడి పేరు రామా అని అధికారులు వెల్లడించారు. 20 ఏళ్ల ఆ వ్యక్తి మానసిక పరిస్థితి సరిగాలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే అతడు ఏ ఉద్దేశంతో ఇలాంటి చర్యకు పాల్పడ్డాడో తెలుసుకునేందుకు ఐబీ, దిల్లీ పోలీసులకు చెందిన ప్రత్యేక విభాగం అతడిని ప్రశ్నిస్తోంది.

# మార్వాడీ గో బ్యాక్..

# ఉద్యమం దారెటు...

**హైదరాబాద్ :** తెలంగాణలో మార్వాడీ వ్యతిరేక ఆందోళనలు, దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. మార్వాడీ వ్యాపారుల వల్ల గ్రామీణ తెలంగాణలోని చిరు వ్యాపారులు నష్టపోతు న్నారంటూ కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఈ ఆందోళన వ్యాపార పరిధిని దాటి రాజకీయ, మత పరమైన అంశంగా మారింది. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ వ్యాపారులు బంద్ పిలుపునివ్వడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, తరువాత వారు ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. కొన్నేళ్లుగా సోషల్ మీడియాలో తెలుగునాట గ్రామీణ ప్రాంతాల్లో మార్వాడీ దుకాణాల పెరుగుదల గురించి చర్చ నడుస్తూ ఉండేది. గత మూడు-నాలుగు వారాలుగా అది తీవ్రమైంది. అదే సమయంలో సికింద్రాబాద్‌లో జరిగిన ఓ పార్కింగ్ వివాదంలో మార్వాడీ వ్యక్తులు స్థానికులను కొట్టారని పగిడిపల్లి శ్యాంసన్ అనే ఆందోళనకారుడు ఆరోపణలు చేయడం, పిడమర్తి రవి వంటి ఒకప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు ఈ అంశంపై ప్రసంగాలు ఇవ్వడం, వీటికి సంబంధించిన వార్తలను సోషల్ మీడియా వేదికగా కొందరు షేర్ చేయడం.. మార్వాడీలను ఘాటుగా విమర్శిస్తూ గోరేటి రమేశ్ అని వ్యక్తి పాట విడుదల చేయడం.. ఇవన్నీ ఈ చర్చను పెంచాయి. ఆమనగల్లు వ్యాపారుల బంద్ ప్రకటనతో ఇది తారస్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీలూ దీనిపై స్పందించాయి. ఆ క్రమంలో అంతే దీటుగా ఈ ఆందోళనలకు వ్యతిరేకంగా, మార్వాడీలకు మద్దతుగా హిందుత్వవాదులు మాట్లాడడం ప్రారంభమైంది హిందుత్వ రాజకీయాలను వ్యతిరేకించే కొందరు మార్వాడీ వ్యతిరేక ఆందోళనలకు మద్దతిస్తున్నారు."స్టాకిస్ట్, డీలర్, రీటెయిలర్.. అన్నీ మార్వాడీలే అయ్యారు. స్థానిక వ్యాపారులు వారితో కష్టంలో, తెలివిలో పోటీ పడగలరు కానీ మోసంలో పడలేరు. సొంత ఊరి కస్టమర్లను మార్వాడీల్లాగా మోసం చేయలేరు. వారి వల్ల ఆర్థిక వ్యవస్థలే దెబ్బతింటున్నాయి" అంటూ మార్వాడీలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు ఆమనగల్లు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య. ఆమనగల్లు వ్యాపారుల సంఘం చేసిన ఆరోపణలను స్వతంత్రంగా పరిశీలించలేదు. ఆ ఆరోపణలను మార్వాడీ సంఘాల వారు ఖండించారు. దుకాణాల అద్దెల ధరలు కావాలనే బాగా ఎక్కువ చెల్లిస్తున్నారు. దీంతో చిన్న వ్యాపారులకు దుకాణాలు దొరక్క నష్టపోతున్నారు. స్థానిక వ్యాపారులపై కిరాయి, అద్దెల భారం పెరిగిపోతోంది. వెయ్యి జనాభా ఉండే పల్లెల్లో నాలుగైదు చిన్న చిన్న దుకాణాలు ఉండేచోట, వీరు భారీ హంగులతో షాపులు పెడుతున్నారు. అక్కడ మొదట్లో చవకగా వస్తువులు అమ్మి, ఇతరవ్యాపా రులను దెబ్బతీస్తున్నారు. సప్లై చైన్ మొత్తం వారి వర్గమే ఉండడం వల్ల వారికి వస్తువులు తక్కువకు దొరుకుతాయి. బ్రాండెడ్ లాగానే కనిపించే నకిలీ వస్తువులూ వారు అమ్ముతారు. భారీ ఆర్థిక వనరులతో వ్యాపారాలు ప్రారంభిస్తారు. తక్కువ వనరులతో ప్రారంభించిన చిన్నవ్యాపారులు ఆ పోటీ తట్టుకోలేరు. పద్మశాలీ, కోమటి వారి షాపులు మూతపడుతున్నాయి. అక్కడి పనిచేయడానికి స్థానికులను పెట్టుకోరు. ఫ్యాన్సీ, చెప్పులు, స్టీల్.. ఇలా అన్నిట్లో వారే వస్తున్నారు. కర్ణాటక ఉడుపి హోటెళ్లున్నాయి. ఇక్కడ తమిళనాడు వారు ముగ్గురు వ్యాపారం చేస్తున్నారు. వారెవరితోనూ మాకు సమస్య లేదు. అమంగల్ పట్టణ పరిధిలో 230 షాపులు స్థానికులు నిర్వహిస్తుంటే, 12 మార్వాడీలు నిర్వహిస్తున్నారు. కానీ ఆమనగల్లు చుట్టుపక్కల తలకొండపల్లిలో ఆరు షాపులు, చిన్న గ్రామం గట్టి పిలకల్‌లో 4 షాపులు, సంద్రగనంలో 3 షాపులు, పడకల్‌లో 3 షాపులు, కేశంపేటలో 8 షాపులు మార్వాడీలు పెట్టారు. ఇవన్నీ 20 కి.మీ. పరిధిలోనే. ఈ ఆరోపణలతోనే తాము బంద్‌కు పిలుపునిచ్చామని ఆమనగల్లు వ్యాపారుల సంఘం తెలిపింది. కానీ అనూహ్యంగా రాష్ట్రవ్యాప్త మద్దతు రావడంతో వారు వెనక్కు తగ్గారు."మాకు ఎక్కడెక్కడి నుంచో అన్ని రంగాల వారూ ఫోన్లు చేసి మద్దతిచ్చారు. మీరు తగ్గొద్దు, మేం వచ్చి మద్దతిస్తాం అన్నారు. దీంతో ఇది రాజకీయ రంగు పులుముకుంది. నిజంగా అంతమంది ఆమనగల్లు వచ్చిన తరువాత ఏదైనా జరగకూడని ఘటన జరిగితే మా వ్యాపారులే నష్టపోతారు. అందుకే ప్రస్తుతానికి బంద్ వాయిదా వేశాం. కానీ మార్వాడీ వ్యాపారులపై మా పోరాటం కొనసాగుతుంది. ఇది హిందువులకు వ్యతిరేకం కాదు" అన్నారు తిరుపతయ్య. మార్వాడీ వ్యతిరేక ఆందోళనకారులు వెలిబుచ్చిన అభిప్రాయాల్లో ఒక విషయం ఉమ్మడిగా కనిపించింది. అది మార్వాడీలు పెద్ద నగరాలు, హోల్ సేల్ వ్యాపారాలు చేయడం కన్నా, చిన్న చిన్న పల్లెల్లో, రీటెయిల్ దుకాణాలు నడపడంపై చాలా మందికి అసంతృప్తి ఉందని తెలుస్తోంది.'హోల్‌సేల్ వ్యాపారాలు చేయవద్దనడం లేదు. కానీ రీటెయిల్ వ్యాపారాలు స్థానికులకు వదిలేయాలి. పల్లెటూరొచ్చి అక్కడ కూడా మేమే హిందీ మాట్లాడాలంటే ఎలా?" అంటూ ప్రశ్నించారు పిడమర్తి రవి."వీరి వల్ల తెలంగాణలో ఉత్పత్తి కులాలు దెబ్బతింటున్నాయి. వారు నాసిరకం సరకు అమ్ముతున్నారు. తెలంగాణలో స్వర్ణకారుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యాపారులు దుకాణాల కోసం లక్ష అడ్వాన్స్ ఇస్తే వీరు అదే చోట 5 లక్షలు ఇచ్చి ఇతరులకు దుకాణం దక్కనివ్వకుండా చేస్తున్నారు. ఈ ఆందోళన తెలంగాణ ప్రజల ఐక్యత కోసం. తెలంగాణవారు ఇతర రాష్ట్రాలకు ఉపాధికి వెళ్లినా, వ్యాపారాలకు వెళ్లినా అక్కడ సాంస్కృతిక పెత్తనం చేయడం లేదు. అక్కడి స్థానికులను కొట్టడం లేదు. ఆధిపత్యం చెలాయించడం లేదు. మాది ఒకటే డిమాండ్ ఇక్కడ వ్యాపారాలు చేసేవారు 80 శాతం స్థానికులకు ఉపాధి కల్పించాలి" అని చెప్పారు పగిడిపల్లి శాంసన్."మార్వాడీలు ఇక్కడ 250 ఏళ్లకు పైబడి ఉంటున్నారు. వారు ఇక్కడి రాజుల ఆహ్వానం మేరకు వచ్చారు. ఈ మధ్య గ్రామీణ ప్రాంతంలో మార్కెట్ కాస్త నెమ్మదించడం వల్ల, రియల్ రంగం దెబ్బతిని డబ్బు సర్క్యులేషన్ తగ్గింది. దానికి కారణం కొత్తగా వచ్చిన వ్యాపారులే అని, వీరి వల్ల తమ వ్యాపారం తగ్గిపోతోందని మార్వాడీలపై వ్యతిరేకత పెంచుకోవడం కనిపిస్తోంది. కానీ ఇలాంటి దారుణమైన భాషతో పాట రాయడం సరికాదు. వారితో ఏదైనా సమస్య ఉంటే కూర్చుని మాట్లాడవచ్చు. కానీ గోబ్యాక్ నినాదం సరికాదు" అని హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది జయ్ సోలంకి అన్నారు. ఆయన ఓ మార్వాడీ."ఇక్కడి నుంచి ఎవర్నీ వెళ్లిపొమ్మనడం లేదు. కానీ స్థానికులకూ ఉపాధి ఇవ్వమంటున్నాం" అన్నారు శాంసన్. తామిక్కడ తెలంగాణను సొంతం చేసుకుని, ఈ నేలతో మమేకం అయ్యామంటున్నారు మార్వాడీలు."మా కుటుంబం ఇక్కడకు వచ్చి 90 ఏళ్లైంది. మా నానమ్మ, నాన్న ఇక్కడే పుట్టారు. నేను, నా కొడుకు ఇక్కడే పుట్టాం. మేం ఈ సమాజానికి ఎంతో కంట్రిబ్యూట్ చేశాం. కానీ ఇప్పుడు మమ్మల్ని భయపెడుతున్నారు. ఇది ప్రమాదకరంగా మారుతుంది. గోబ్యాక్ అని మొదటిసారి వింటున్నాను. మేం దీన్ని మా సొంత ప్రాంతంగా భావించాం. మేం ఎప్పుడైనా రాజస్థాన్ వెళ్తే అక్కడ మమ్మల్ని హైదరాబాదీలనే అంటారు. కానీ ఇక్కడి తెలంగాణవారు మమ్మల్ని కాదు అంటున్నారు. మరి మేం ఎవరం?" అన్నారు జయ్. వ్యాపార పరంగా కూడా మార్వాడీలపై చేసిన ఆరోపణలను మార్వాడీ వ్యాపారులు ఖండిస్తున్నారు.'ఎక్కడైనా వ్యాపారం చేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. రాజస్థాన్‌లో నిర్మాణ రంగం నుంచి గుజరాత్‌లో వస్త్ర వ్యాపారం వరకూ తెలుగువారు, తెలంగాణవారు ఉన్నారు. ఇక్కడ మార్వాడీలు ఏళ్ల నుంచి ఉన్నారు. ఇక్కడి రెవెన్యూకి, జీడీపీకి మేం కంట్రిబ్యూట్ చేశాం. విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నప్పుడు, మార్వాడీ పెట్టుబడులు ఎందుకు వద్దు? ఇక్కడి భాష, సంస్కృతి మాకు తెలుసు. కానీ కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం సికింద్రాబాద్‌లో జరిగిన వ్యక్తిగత గొడవను మొత్తం వర్గానికి ఆపాదిస్తున్నారు" అని హైదరాబాద్ కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ ఆనరరీ కార్యదర్శి, ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్ కన్వీనర్ అవినాశ్ దేవ్డా అన్నారు."మేం ఈ రాష్ట్రవాసులుగా గర్విస్తాం. గుజరాత్, రాజస్థాన్‌లలో భూములు అమ్ముకుని ఇక్కడకు వచ్చి వ్యాపారం చేస్తున్నవారు ఉన్నారు. చాలా కష్టపడుతున్నారు. మేం కస్టమర్లతో బాగా మాట్లాడతామని నా తెలంగాణ స్నేహితులే నాకు చెప్పారు" అని చెప్పారు అవినాశ్"మార్వాడీలకు చెందిన అనేక కంపెనీలలో తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడకు మా కుటుంబం వచ్చి 108 ఏళ్లవుతోంది. మూడో తరం మాది. రాజకీయాల్లో ఎదగడం కోసం కొందరు ఇలా చేస్తున్నారు" అన్నారు అవినాశ్తెలుగునాట మార్వాడీలు అనగానే ఒకే కులం వారు అనే అభిప్రాయం ఎక్కువ మందిలో కనిపిస్తుంది. ప్రస్తుత రాజస్థాన్‌లోని మార్వార్ ప్రాంతానికి చెందిన వారినే మార్వారీ లేదా మార్వాడీ అంటారు. జోధ్‌పుర్, జైసల్మేర్, బికనేర్, అజ్మీర్ వంటి నగరాలలో విస్తరించిన ప్రదేశం ఇది. వీరు మాట్లాడే భాషను మార్వాడీ అంటారు. అది స్థూలంగా రాజస్థానీ భాషల సముదాయంలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో అనేక కులాల వారు ఉంటారు. ప్రధానంగా హిందు, జైన మతాల వారు ఉంటారు. థార్ ఎడారి ఉండే ప్రాంతం ఇదే. మార్వాడీ అనే పదం కూడా ఎడారి ప్రాంతంలో ఉండేవారు అనే అర్థం నుంచి వచ్చింది. హిందూ రాజుల కాలంతో పాటు, మొఘలులు, బ్రిటిష్ వారి హయాంలో కూడా వారు అప్పటి రాజులతో మంచి సంబంధాలు నెరపుతూ భారత్ వ్యాప్తంగా వ్యాపార రంగంలో బాగా విస్తరించినట్టు కొందరు చరిత్రకారులు రాశారు. ఆ నగరాలతో పాటు హైదరాబాద్‌లో కుతుబ్ షాహీల కాలంలోనే మార్వాడీ-గుజరాతీ వ్యాపారులు ఉన్నట్టు అనేకమంది చరిత్రకారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బేగం బజార్, సుల్తాన్ బజార్, మోండా మార్కెట్, గోషా మహల్ వంటి చోట్ల వీరు కనిపిస్తారు. బంగారం, బట్టల వ్యాపారాల్లో వారు ఎక్కువగా కనిపించినా, తినుబండారాలు, రెస్టారెంట్లు, ఎలక్ట్రికల్, పెయింట్, సిమెంట్, శానిటరీ వంటి షాపుల్లోనూ వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వలస వచ్చిన మార్వాడీలలో ఎక్కువ మంది వ్యాపారులే కనిపించినా, ఇతర వృత్తుల వారు కూడా ఉంటారు. సంప్రదాయ వ్యాపార కులాలైన బనియా వంటి వారే కాక ఇతర కులాలకు చెందిన మార్వాడీలు కూడా వ్యాపారాల్లో కనిపిస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 76,480 మంది మార్వారీ భాష మాట్లాడేవారు ఉన్నట్టు తెలుస్తోంది. దేశంలో మార్వారీలు దాదాపు 78 లక్షల మంది ఉండగా, వారిలో ఎక్కువ మంది రాజస్థాన్‌లోనే ఉంటారు. ఆ తరువాత అత్యధికంగా మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వారు ఉన్నారు. దేశవ్యాప్తంగా మాట్లాడేవారి సంఖ్య ప్రకారం, మార్వారీ భాష 20వ స్థానంలో ఉంటుంది. జాతీయ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ రెండూ కూడా మార్వాడీలకు మద్దతుగా నిలిచాయి."మార్వాడీలు ఈ రాష్ట్రంలో భాగం. ఏళ్ల నుంచి ఉన్నారు. ఎవరూ వారిని ఇక్కడ నుంచి వెళ్లగొట్టే పరిస్థితి ఉండదు. దాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థించదు" అని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మార్వాడీలు సంపద సృష్టిస్తారు తప్ప ఎప్పుడూ దోచుకోలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మార్వాడీ గో బ్యాక్ నినాదం హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర అని ఆరోపించారాయన. వారు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, వారు తెలంగాణ నుంచి ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. రోహింజ్యాల గురించి, ముస్లిం వ్యాపారుల గురించి ఎవరూ ఎందుకు మాట్లాడరని ఆయన ప్రశ్నించారు"రోహింగ్యాల బాధ్యత ప్రభుత్వం, పోలీసులది. బంగ్లాదేశ్, బెంగాల్ దాటి వారు ఇక్కడ వరకూ వచ్చేదాకా ఎవరు చూశారు? ఎవరూ పాకిస్తాన్ వారిని, రోహింజ్యాలను స్వాగతించరు. మీ ప్రభుత్వమే ఉంది. వారిని పంపించేయండి" అన్నారు రవి.

# ఆందోళనకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు



**హైదరాబాద్ :** పదవీ విరమణ జరిగి రెండేళ్లయినా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా రావడం లేదు. పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు.. చివరికి హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు. తమవి గొంతెమ్మ కోరికలేం కాదంటున్నారు. హామీల అమలుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే జంగ్ సైరన్ మోగించారు ప్రభుత్వ ఉద్యోగులు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పట్టాయి. హామీల అమలు కోసం కార్యాచరణ ప్రకటించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించలేదని సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని ఉద్యోగులు వాపోయారు. పదవీ విరమణ చేసిన వారికి సర్దుబాటు బిల్లులు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెన్షనర్లు . హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు కావడం లేదంటూ ఉద్యోగులు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేస్తామని చెప్పి టైమ్ పాస్ చేస్తోందని మండిపడ్డారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నేతలు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందంటున్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో పాత పెన్షన్ సాధన సదస్సు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు చేపడతామని తెలిపారు. అక్టోబర్ 12న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు చెల్లించాలని, నెలకు 700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు, పీఆర్సీ అమలు, జీఓ 317 బాధితులకు న్యాయం చేయడంతో పాటు గ్రామ ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారించాలంటూ తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జంగ్ సైరన్ మోగించింది. ఇటు ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. 12వ వేతన సంఘం (పీఆర్సీ) కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి (ఐఆర్) తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏల్లో 2 వెంటనే ఇవ్వాలని పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా 11వ పీఆర్సీ, డీఏ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. ఏ ఉద్యోగికి ఎంత బకాయి ఉందో పే-స్లిప్పుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థికేతర, ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఆర్థికపరమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సీఎస్ ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చారు. హామీల అమలు కోసం తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పడితే.. ఏపీ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి వినతులతో సరిపెట్టారు.

## 1000 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్..

-మొదటిపేజీ తరువాయి

ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్‌కు నోటీసు పంపించినట్లు తన్వా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేశ్ చెప్పారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస్) కింద అందిస్తున్న సేవలకుగాను ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరగడం లేదని, దీంతో దవాఖానల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద 471 ప్రైవేటు హాస్పిటళ్లు ఉన్నాయి. వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉన్నది. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు రాకేశ్ తెలిపారు. కాగా, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు తన్వా గత జనవరిలో ప్రకటించింది. దీంతో స్పందించిన ప్రభుత్వం రూ.117 కోట్లు విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్యాకేజీల సవరణ, క్రమం తప్పకుండా బకాయిల చెల్లింపు, ఒప్పందాల పునరుద్ధరణ వంటి హామీలను ప్రభుత్వం ఇచ్చింది. అనంతరం వాటిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి.

## క్రీడా కార్యక్రమాల్లో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు . ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన క్రీడా విధానము అంశాలను క్రీడా. సమాజానికి చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు విద్యాసంస్థలు క్రీడాకారులు క్రీడాభిమానులు యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాల లో కూడా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆయన కోరారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్న అకాడమీలు స్పోర్ట్స్ స్కూల్ లను బలోపేతం చేయాలని, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానాలలో శిక్షణ పొందుతున్న రెగ్యులర్ ట్రైని లలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. క్రీడారంగం బలోపేతం కావాలి అంటే పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు మరియు కోచుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడా శాఖ విద్యాశాఖ మధ్య సమన్వయం తో గ్రామీణ స్థాయి నుండి అంచలంచలుగా క్రీడాభివృద్ధికి కృషి జరగాలని ఇందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఇది కదా నాయకత్వం అంటే.. ఇది కదా ముందు చూపు అంటే..!!



**హైదరాబాద్ :** కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు అన్నదాతలు. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. ఇది కదా నాయకత్వం అంటే.. ఇది కదా ముందు చూపు అంటే అని కేటీఆర్ పేర్కొంటూ.. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను ట్రైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు. అడుగడుగునా కసరత్తులు నిర్వహించి తెప్పించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటుకు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కదా వ్యవస్థను నడిపించే విధానం.. ఇది కదా రైతును రాజును చేసే సంకల్పం అని కేటీఆర్ స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు తప్ప.. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు. ఓవైపు బూతులు తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు.. మరోవైపు "వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కేసీఆర్‌కు.." ఉన్న స్పష్టమైన తేడా ఇది అని నాలుగుకోట్ల తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది..!! రైతును అరిగోస పెడుతున్న వాళ్ల పతనం ప్రారంభమైంది..!! అని కేటీఆర్ పేర్కొన్నారు. జై కిసాన్.. జై కేసీఆర్ అని కేటీఆర్ నినదించారు.

## ఆర్థిక ప్రణాళికల్లో తెలంగాణ టాప్

-మొదటిపేజీ తరువాయి




సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఐఏసీ-లైఫ్ కో-చెయిర్‌పర్సన్ వెంకటాచలం ఈ విషయాలు తెలిపారు. రాష్ట్రంలో టర్మ్, చైల్డ్, పొదుపు ప్లాన్లతో పాటు ఇతర బీమా పథకాల గురించి ప్రాంతీయంగా టీవీ, డిజిటల్ తదితర మాధ్యమాల ద్వారా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రచార కార్యక్రమాలను మరింతగా నిర్వహించనున్నట్లు వివరించారు.

అధ్యయనం ముఖ్యాంశాలు

94% మంది తెలంగాణ ప్రజలు అనూహ్య పరిస్థితులకు ముందుగానే ప్రణాళికలు వేసుకోవడం అలవాటు చేసుకున్నారు.

100% అవగాహన జీవిత బీమా గురించి ఉంది ౨ ఇది పొదుపు మరియు రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని ప్రజలు అర్థం చేసుకున్నారు.

38% మంది వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని భావిస్తున్నారు.

87% మంది పొదుపు ప్లాన్లను పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇవి గ్యారంటీడ్ లంప్‌సమ్ లేదా నెలవారీ ఆదాయాన్ని అందించే ప్లాన్లు.

90% మంది టీవీ ద్వారా జీవిత బీమా గురించి తెలుసుకుంటే 56% మంది ఇన్సూరెన్స్ ఏజెంట్ల ద్వారా సమాచారం పొందారు.

84% మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నారు.

87% మంది త్వరగా రిటైర్ కావాలనే లక్ష్యంతో పొదుపు అలవాటు చేసుకుంటున్నారు. ఇది సర్వే చేసిన మెట్రో మార్కెట్లలో అత్యధిక శాతం.

# ఆగస్టు 7 నుండి 25 వరకు వాడవాడలా ఘనంగా బీపి మండల్ జయంతి ఉత్సవాల

:రాగం నాగేందర్ యాదవ్...
బేరి రామచందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** బీసీ కమిషన్ చైర్మన్ బిందెశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి వారోత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ప్రముఖ బీసీ నాయకులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో కలిసి బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. బీపీ మండల్ ఆశయాన్ని సాధిస్తాం బిపి మండల్ సిఫార్లను వెంటనే అమలు చేయాలి అని నినాదాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది అదేవిధంగా బీపీ మండల్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యా వైద్యం ఆరోగ్యం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు లక్షలు లక్షలు రూపాయలు చెల్లించలేరు. బీపీ మండల్ అమరహే నినాదాలతో మనకు సామాజిక రాజకీయ న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. మనదేశం లో పేదలు ఆకలి చావులతో ఆత్మహత్యలతో ముఖ్యంగా వ్యవసాయ దారులు కుటుంబాల ఆత్మహత్యలు పెరిగిపోయినవి. పేదరిక నిర్మూలనలో భాగంగా పేదలకు న్యాయం జరగాలంటే రాజకీయ సామాజిక ఆర్థిక విద్యా వైద్య అన్ని విధాల న్యాయం జరగాలంటే అధికారమే ముఖ్యం. అధికారం సాధించుకుందాం. మన ఐకమత్యమే మనకు బలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని మనమందరం మన ఓట్లు మనం వేసుకుంటే గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు 70 శాతం సీట్లను వార్డ్ మెంబర్ నుండి పార్లమెంట్ మెంబర్ వరకు మనమే గెలుచుకుంటా మని గంటపథంగా తెలియజేశారు. మనం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. బీసీలందరూ కుల సంఘాలను అన్ని విధాల అందర్నీ కలుపుకొని మన ఓట్లు మనం వేసుకోవాలని కేవలం 7. 8 శాతం ఉన్న ఈ అగ్రవర్ణాలు మనల్ని పరిపాలించడమేంటి ప్రజాస్వామ్యంలో మెజార్టీగా ఉన్న మనం మన ఓట్లు మనం వేసుకుంటే అధికారం మనకే హస్తగతం అవుతుంది అని అన్నారు.ప్రత్యేకంగా కొత్త కొత్త సంక్షేమ ఫలాలని ఎంగిలి మెతుకులుగా విసురుతున్నారు. కొత్త విధానాలతో అగ్రవర్ణాలు మనల్ని బానిసలుగా చూస్తూ డబ్బు ఆశ పదవులు ఎర వేసి రకరకాల ఆశలు చూపి మనల్ని ఆడుకొని వాడుకొని విసిరేస్తున్నారు. బీసీలరా ఏకంకండి. పేద లైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ లందరూ అర్థం చేసుకొని మీరు ఏకం కావాలి అగ్రవర్ణాల ఎంగిలి మెతుకుల కోసం ఆశపడరాదు. మీరు అమ్ముడు పోరాదు మన ఓటు మనం వేసుకొని రాజ్యాధికారం సాధిద్దాం మన సమస్యలను ముఖ్యంగా పేదరిక నిర్మూలనను విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం అసలైన అన్ని సమస్యలను తీర్చుకుందాం అని పిలుపునిచ్చారు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తమ సందేశంలో ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు బహుజన రాజ్యం రావాల్సిందే దానికి సమయం ఆసన్నమైంది ఇన్నాళ్లు మనలో చదువు లేక జ్ఞానం లేక రాజకీయ అవగాహన లేక అందరూ ఏకం కావాలి అని ఈ బీసీ ఉద్యమాన్ని కొనసాగించండి. నాసహాయ సహకారాలు ఎల్లవేళలా తప్పక ఉంటున్నాయని ఆయన తెలియజేయడం జరిగింది ముఖ్యంగా రాబోయేది బీసీల రాజ్యమే అని ఆయన పేర్కొన్నారు. నా వద్దకు విద్య వైద్యం ఎలాంటి సమస్య తీసుకొని వచ్చిన శాయాశక్తుల మీ అందరికీ నేను సహకరించి సహాయం చేస్తానని ఈ బీసీ ఉద్యమంలో ఎప్పుడు కూడా నా మద్దతు ఉంటుందని చెప్పడం జరిగింది. ఇందులో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో పాటు బీసీ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేర్లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిబి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిసి సంక్షేమ సంఘంఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ , ఆర్టీసీ సురేష్ యాదవ్, వడ్డెర సంఘం కిషోర్, పద్మశాలి సంఘం అశోక్, రజక సంఘం రాజేష్, విశ్వకర్మ సంఘం హరి చారి, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, సైదులు యాదవ్, మణికంఠ, మహిళా మండలి ఈ అమ్మాయి జి అధ్యక్షురాలు సంగమ్మ,విజయలక్ష్మి కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు, శేరిలింగంపల్లి అధ్యక్షురాలు లలితారాణి, మహిళామణులు అభిమానులు పెద్దలు బీసీ నాయకులు అందరు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించడం జరిగింది.

# చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ





**చౌటుప్పల్.ఆగస్టు 22. ప్రభాత సూర్య :** "కల్టివేటింగ్ ఆర్ట్, హైదరాబాద్" వారు పర్యావరణం పై శుక్రవారం చౌటుప్పల్ మండల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు జనసేన నాయకులు పర్నె శివారెడ్డి సహకారంతో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, ప్రోత్సాహ బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ తెలిపారు. జంపాల అక్షయ గోల్డ్ మెడల్, ఊదరి జయవర్ధన్ సిల్వర్ మెడల్ సాధించారని ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కూరేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన నాయకులు పర్నె శివారెడ్డి, పెద్దగోని లింగాస్వామి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఏడుగురు విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రథమ ద్వితీయ స్థానాల పొందిన జంపాల అక్షయ, ద్వితీయ స్థానం పొందిన ఊదరి జయవర్ధన్ లకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ తో పాటు ప్రోత్సాహక బహుమతులు 1000,2000 రూపాయలు రూపాయలు చొప్పున అందజేశారు. అంతే కాకుండా విద్యార్థులకు ఐడి కార్డులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా పర్నె శివారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చిత్రలేఖనం పోటీలో రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. చిత్రలేఖ పోటీలో తర్ఫీదు ఇచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాసును అభినందించారు. పాఠశాలకు ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నట్లయితే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాధవరెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, బండి అనిల్ కుమార్, దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఆర్ టీయూ టిఎస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**పెబ్బేరు ఆగస్టు22 ప్రభాత సూర్య** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులపై ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటిస్తూ,వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై పిఆర్ టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నిర్వహిస్తున్న పిఆర్ టియు టిఎస్ మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పెబ్బేరు పట్టణంలో ఎంఆర్సి భవనం నందు పెబ్బేరు మండల పిఆర్ టియు టిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.చిన్న రాములు,బి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర కార్యదర్శి డి.దయానంద్,రాష్ట్ర మహిళా కార్యదర్శి షర్మిష్ఠ దేవి,పిఆర్ టీయూ టిఎస్ పెబ్బేరు మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్,మహిళా కార్యదర్శి సుమతి, ప్రాథమిక సభ్యులు సుదర్శన్,రంగస్వామి, అరుంధతి,పావని తదితరులు పాల్గొన్నారు

# నేడు చందానగర్ అంబేద్కర్ భవన్ కు

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** చందానగర్ జిహెచ్ఎంసి కళ్యాణ మండపం అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌లో వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సభ జరగనుంది. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగంలో ఉపేంద్ర మాదిగ, ఏంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు, చేయూత పెన్షన్ 4 వేలు తక్షణం పెంచాలి. లేదంటే సెప్టెంబర్ 9న హైదరాబాదు పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో పెన్షన్ దారుల గర్జన మహాసభ నిర్వహిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జి శామ్లెట్ గణేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఐత రమేష్ మాదిగ, వికలాంగు లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీతా, బీడీ కార్మికులు సహా పెన్షన్ దారులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శేరిలింగపల్లి ఇంచార్జి శామ్లెట్ గణేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఐత రమేష్ మాదిగ, మాదాపూర్ పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్తమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



**తుర్కయంజాల్, ఆగస్టు 22, ప్రభాత సూర్య:** ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ లో ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన కోదూరు భాష కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. యాచారం మండలం చిన్నతూండ్ల జిల్లా పరిషత్ స్కూల్ లో 2000-2001లో టెన్త్ చదివిన తోటి స్నేహితులు భాష భార్య అనితకు రూ.55వేలు అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి ఇన్నాళ్లు ఉన్న భాష ఇప్పుడు తమతో లేకపోవడం బాధాకరం అన్నారు. భాష కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యత అని అన్నారు. రానున్న కాలంలో ఆయన కుటుంబానికి, పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పాటు నందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల భాస్కర్ చారి, ఈసరి మహేందర్, గడ్డం నర్సింహ రెడ్డి, సామర్తి జగన్,అందే అమరేందర్, అనుమాండ్ల జగన్, ఎన్.రాజు, శ్యామల గణేష్, యెర్నాగి రాజు, బి. కృష్ణంరాజు, కటికపల్లి రాజు, కంకర్ల గణేష్, జక్కుల వెంకటేష్, పూజారి యాదగిరి, చేగూరి అశోక్, అంతారం ప్రభాకర్ రెడ్డి, అర్థం స్వప్న, కొంపోజు పాండు, సామర్తి యాదగిరి, పోలిశెట్టి నరేష్, దొడ్డి రమేష్, బోడ రమేష్, కె. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే లిమహాధర్నా ను విజయవంతం చేద్దాం

**మర్రిగూడ ఆగస్టు 22 (ప్రభాత సూర్య)** ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన రాష్ట్రస్థాయి మహాధర్నాను విజయవంతం చేయాలని పత్రిక ప్రకటన లో కోరారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని , పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు ఆమోదించి పి ఆర్ సి ని అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న సరెండర్, జిపిఎఫ్, మెడికల్ ,టీఎస్ జి ఎల్ ఐ,బిల్లులను వెంటనే రిలీజ్ చేయాలని, మోడల్ స్కూల్, కస్తూరిభా, యు ఆర్ ఎస్ , గురుకుల ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని దశల వారి ఉద్యమంలో భాగంగా చలో హైదరాబాద్ ఆగస్టు 23 న మహాధర్నా కార్యక్రమం ఇందిరా పార్కు ధర్నా చౌక్ యందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం లో మర్రి గూడ మండలం నుండి ఉపాధ్యాయు లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు యు టి ఎఫ్ జిల్లా సాంస్కృతిక కమిటి కన్వీనర్ గిరి యాదయ్య, మండల యు టి ఎఫ్ అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎస్. వెంకట్ కుమార్, పి.స్వప్న, కోశాధికారి బండారు గోవర్ధన్ తదితరులు కోరారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి




**తుర్కయంజాల్, ఆగస్టు 22, ప్రభాత సూర్య:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తుర్కయంజల్ రొక్కం సత్తిరెడ్డి కార్డెన్ లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సన్నాహక సమావేశానికి డీసీపీ సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవడంలో అధికారులతో పాటు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరని భక్తులకు ఎలాంటి అడ్డంకులు జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని పల్ శాఖల అధికారులను కోరారు. నిమజ్జనం జరిగే చెరువు సమీపంలో క్రేన్ లతో పాటు భక్తులకు అవసరమగు మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు,ఆదిబట్ల ఇన్స్పెక్టర్ రవికుమార్,కరెంట్ ఎడిఈ, మున్సిపల్ డిఈ బిక్షపతి, ట్రాఫిక్ ఎస్ ఐ సాయినాథ్,ఎస్ఐ లు నర్సింహ్మా,నోయెల్ రాజ్, మాజీ కౌన్సిలర్ కొత్తకూర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు సామ భీం రెడ్డి, బచ్చిగల్ల రమేష్,పన్నాల మధుసూదన్ రెడ్డి,ఆశీర్వాదం, అధికారులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్యక పరమేశ్వరి అమ్మవారు వనదేవతగా దర్శనం



**పెబ్బేరు ఆగస్టు22 ప్రభాత సూర్య** శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారు వనదేవతగా భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం నుంచే ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి మూలవిరాట్?తో సహా ఉత్సవ విగ్రహాన్ని సైతం వివిధ రకాల వృక్షాల ఆకులు, అలములతో వనదేవత రూపంలో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుంటున్నారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, పల్లకీసేవ నిర్వహించి తీర్థప్రసాదాలు, అల్పాహారాన్ని స్వీకరించారు.

## ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ స్థల పరిశీలన



**పెబ్బేరు ఆగస్టు22 ప్రభాత సూర్య** పెబ్బేరు మండలానికి మంజూరైన ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ నిర్మాణానికి పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టికు ప్రాసెస్ చేయడానికి ఈ స్థలాన్ని ఎంపిక చేశారు.వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ వెంకటలక్ష్మి,మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,యుగంధర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.

# 16 లక్షల 75 వేల విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలి

**సంక్షేమ భవన్ వద్ద విద్యార్థుల మహాధర్నా.. దద్దరిల్లి న సంక్షేమ భవన్ ..**

**8000 వేలకోట్ల స్కాలర్షిప్ ల బకాయిలు చెల్లించాలని డిమాండ్..**

**రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక**

హైదరాబాద్ : 16 లక్షల 75 వేల విద్యార్థుల 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాడ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వం లో శుక్రవారం సంక్షేమ భవన్ వద్ద విద్యార్థుల మహాధర్నా నిర్వహించారు. .. సంక్షేమ భవన్ దద్దరిల్లి పోయింది ఈ సందర్బంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తన మొద్దు నిద్రని వీడకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక.నిధుల విడుదలకు అడ్డుకట్ట వేస్తూ గాల్లో దీపంగా మారిన విద్యార్థులు చదువులు.. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు విద్యార్థుల స్కాలర్షిప్లు చెల్లించరా? మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదుపది నెలలుగా విద్యార్థులు రోడ్డు మీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఆర్థిక శాఖ కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది కానీ అంటే పట్టించుకోవడం లేదు... ఆర్థిక శాఖ వైఖరి మార్చుకోకపోతే తీవ్ర తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, విద్యార్థులు స్కాలర్షిప్‌లు, ఫీజు



రీయింబర్స్‌మెంట్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. దీని వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆయన తెలిపారు.ఫీజు బకాయిలను వెంటనే చెల్లించకపోతే తీవ్ర స్థాయి ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమణం లో -- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాల బిల్లులు చెల్లించకుంటే మదర్ డైరీ ముట్టడి

**రాజాపేట పాల సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ హెచ్చరిక**

**యాదగిరిగుట్ట :** రైతులకు మదర్ డైరీ బాకీ పడిన పాల బిల్లులను తక్షణమే చెల్లించాలని... లేని పక్షంలో మూడు రోజుల్లో మదర్ డైరీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన రాజాపేటలో మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల చెల్లింపు తర్వాతనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో గతంలో గెలిచిన ఆరుగురు డైరెక్టర్ల కృషి శూన్యమన్నారు. సకాలంలో పాల బిల్లులు ఇప్పిస్తామని ఎన్నికల్లో హమీ ఇచ్చి ,ఆ తర్వాత నిస్సహాయులుగా మారిన డైరెక్టర్లు తమ తమ పదవులకు రాజీనామా చేయడం మంచిదన్నారు. ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి పెండింగ్ పాల బిల్లులు వచ్చేలా కృషి చేయాలని డైరెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం విజయ డైరీ కి ఇస్తున్న మాదిరిగా మదర్ డైరీ కి కూడా డబ్బులు సకాలంలో ఇస్తే ఈ దుస్థితి రైతులకు పట్టేది కాదన్నారు. రెండు జిల్లాలలోని ప్రభుత్వ హాస్టల్లలో మదర్ డైరీ పాలకు బదులు విజయ డైరీ పాలు వచ్చేలా ఎందుకు



చేశారని ఆయన ప్రశ్నించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ప్రతినిత్యం భారీ పరిమాణంలో నెయ్యి అవసరం పడుతుందని.. సరఫరా ఆర్డర్ కాపీ మాత్రం సాధించ లేకపోయారని సందిల భాస్కర్ గౌడ్ విమర్శించారు.ఈ మీడియా సమావేశంలో చైర్మన్ లు పోసుకొండ దశరథ, నీల బిక్షపతి, నీల రాజు, పోసు గొండ మధు, రైతు సంఘం నాయకులు పులి చంద్రమౌళి, యామ జగదీష్, బాబు, కాకల ఐలయ్య పాల్గొన్నారు

# మర్రి ఊడలతో పొంచి ఉన్న ప్రమాదం

**-పట్టించుకోని మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు**

**-ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులేవరు..?**

**మంథని :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాలను తరలిస్తున్నప్పుడు కొంతమంది యువకులు విషాదకరంగా హై-వోల్టేజ్ వైర్లకు తగిలి ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఈ మధ్యనే హైదరాబాదులోజరిగింది. అలాంటి సంఘటనలు జరగకుండా మంథని పట్టణంలో మున్సిపాలిటీ, విద్యుత్,ఇతర శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలిసిన అవసరం ఎంతైనా ఉంది. మంథని పట్టణంలోని పలు వీధుల్లో ఇలాంటి సంఘటనలు జరిగే కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. వీటిని గుర్తించి అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పెంజేరుకట్ట వీధిలో హనుమాన్ దేవాలయం ప్రక్కన ఒక పెద్ద మర్రిచెట్టు పెరిగి దాని కొమ్మలు రోడ్డుపైకి విస్తరించింది. కొమ్ముల నుండి దాని ఊడలు దాదాపు ఆరు అడుగుల క్రిందికి దిగి సమీపంలోని విద్యుత్ వైర్లకు దగ్గరగా ప్రమాదకరంగా వాలడంతో ప్రమాదం పొంచి ఉంది. ఆ చెట్టు క్రింద నుండి ఏదైనా ఎత్తైన వాహనం వెళితే వాటికి తగులుతున్నాయి. మనిషి నిలబడి చెయ్యి పైకి లేపిన సైతం



ఊడలు త్రాకుతున్నాయి. రాబోయే గణేష్ శోభాయాత్ర (ఊరేగింపు) సమయంలో ఇది తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించే విధంగా ఈ ప్రాంతం ఉంది. ఈ విషయంపై అక్కడి చుట్టుపక్కల ఇండ్లవారు మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులలో చలనం రావడం లేదు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే దీనికి బాధ్యులు ఎవరని ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏటువంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను మంథని మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా చేపట్టాలి. ముఖ్యంగా ఈ మర్రిచెట్టు ను, గబ్బిలాలు, వందలాది కోతులు నివాసంగా మార్చుకొన్నాయి. గబ్బిలాల రెట్టలతో దుర్వాసన వస్తున్నది. అక్కడి చుట్టూ ప్రక్కల ఇండ్లపై, గోడలపై కోతులు తిరగడమే కాకుండా ఇండ్లలో దూరి వస్తువులను చెల్లా చెదురు చేస్తున్నాయి. వీధుల్లోకి కూడా దూసుకువస్తు మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. దీనివల్ల పాదచారులకు అసౌకర్యం, ప్రమాదం కలుగుతున్నాయి. ప్రజా సంక్షేమం దృష్ట్యా మర్రి ఊడలను తొలగించాలని, కోతుల సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను పెంజేరు కట్ట వీధి ప్రజలు కోరుతున్నారు.

# గ్రామీణాభివృద్ధికి బాటలు వేసేందుకు గ్రామాల్లో ఉపాధి పనుల జాతర

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని :** గ్రామీణాభివృద్ధికి బాటలు వేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ఉపాధి పనుల జాతర కార్యక్రమం నిర్వహిస్తునీదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి, ఉపాది కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉపాధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంథని మండలం పుట్టపాక గ్రామంలోఉపాధి పనుల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి కల్పన, జలనిధి కింద నీటి సంరక్షణ పనులతో పాటు, వ్యవసాయ పొలాలకు బాటల నిర్మాణం, ఫల వనాల పెంపకం చేపడుతున్నామని అన్నారు. అంతేకాకునీడా అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశు వులు, మేకలు, కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను ఈ ఉపాధి పథకం ద్వారా చేపట్టవచ్చని తెలిపారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా ఈ ఉపాది పనుల జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఐటి పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గ్రామాల అభివృద్ధికి అనేక నిధులను మంజూరు చేస్తూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తోనే మంథని నియోజకవర్గం రూపురేఖలు మారుతాయని అన్నారు. ఈ సందర్భంగా రేపాక ఓదెలు పశువుల కోట్టానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి, పుట్టపాక ప్రత్యేక అధికారి అనిల్ రెడ్డి, నాయకులు చాట్లపల్లి సంతోష్, హుస్సేన్ భీ, కన్నూరి రాజబాబు, తిరుపతి,



సుదర్శన్, మిట్ట రాజు, పంచాయతి కార్యదర్శి డేగ సరిత, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త ప్రవీణ్, అంగన్ వాడి టీచర్లు కల్వల రాజేశ్వరి, కన్నూరి శ్రీలత, ఏఎన్ఎంలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి గ్రామవాసికి డాక్టరేట్ పట్టా



**నల్గొండ ఆగస్టు 22 ప్రభాత సూర్య** ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ మరియు వీసి కుమార్ మొగుళం చేతుల మీద డాక్టరేట్ పట్టా అందుకున్న వట్టి కోటి ప్రవీణ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 84వ స్నాతకోత్సవం సందర్భంగా గౌరవ ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయ ణ్ , వీసీ కుమార్ మొగుళం చేతుల నల్లగొండ జిల్లా ఎర్రబెల్లి గ్రామ వాసి వట్టికోటి ప్రవీణ్ వట్టికోటి సత్యనారాయణ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ లో డా. సయ్యదా అజీమ్ ఉన్నిసా పర్యవేక్షణ లో డాక్టరేట్ పట్టా సాధించారు . ఈ సందర్భంగా వట్టికోటి ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్విరాన్మెంటల్ సైన్స్ డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో సంతోషంగా ఉంది నాకు సహకరించిన అధ్యాపక బృందానికి నా తల్లిదండ్రులకు మరియు నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించిన అన్న శ్రవణ్ కుమార్ గార్లకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## చలమల్ల కృష్ణారెడ్డికి మద్దతు తెలిపితే సస్పెన్షన్ తప్పదు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ హెచ్చరిక**



**స స్థాన్, నారాయణపురం, ఆగష్టు 22(ప్రభాత సూర్య)** చలమల కృష్ణ రెడ్డికి మద్దతు తెలిపితే సస్పెండ్ తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆడెపు సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, పార్టీకి సంబంధం లేని వ్యక్తికి మద్దతు తెలిపే నాయకులు, కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి మాత్రమే కృషి చేయాలని, వ్యక్తిగత విషయాల్లో లేదా పార్టీకి సంబంధం లేని చలమల్ల కృష్ణారెడ్డి వంటి వ్యక్తులకు మద్దతు ఇవ్వకూడదని శ్రీనివాస్ నాయక్ స్పష్టం చేశారు. కృష్ణారెడ్డి పార్టీలో లేనందున, ఆయనకు అనుకూలంగా ఎలాంటి పత్రికా ప్రకటనలు, ప్రెస్ మీట్లు నిర్వహించకూడదని ఆయన సూచించారు.ఈ ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించి, చలమల్ల కృష్ణారెడ్డికి మద్దతు తెలిపిన వారిపై పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుందని, వారిని సస్పెండ్ చేస్తుందని శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించి, పార్టీ నియమాలకు విధేయులుగా ఉండాలని ఆయన కోరారు. ఎవరైనా సరే ఈ ఆదేశాలను అతిక్రమిస్తే, వారి స్థాయిని బట్టి చర్యలు తప్పవని అన్నారు

## ఆలయాలకు శ్రావణ శుక్రవారం

**శోభఘనంగా కుంకుమ పూజలుఅమ్మ వారికి ఓడిబియ్యం సమర్పించిన మహిళలు**

**జగిత్యాల :** మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి.జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్బంగా పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం గావించిశ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తుల భజనలతో ఆలయం లలితామాతనామ స్మరణతో మారుమ్రోగింది.లలితమాతఆలయానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది.అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించగా భక్తులు స్వీకరించారు.జగిత్యాల పట్టణంలోని చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.అష్టలక్ష్మి దేవాల యం, శివాలయం, సహస్రలింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఆలయ ఫౌండరి ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,రమేష్ రెడ్డి, ఉటూరి కళ్యాణి, అర్చన, రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, పెద్ది అశ్విని,గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలకు పరిష్కారం చూపండి

**కొత్త తహసీల్దార్ ను కోరిన బీజేపీ నేత శ్రీధర్**

**జగిత్యాల :** జిల్లాలోని బుగ్గారం మండలం పరిధిలోని పలు సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని బుగ్గారం మండల బీజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన శ్రీధర్ ఆధ్వర్యంలోని బీజెపి నేతలు మొదట కొత్త గా తహసీల్దార్ గా భాద్యత లను చేపట్టిన నేపథ్యంలో శాలువా తో సన్మానం చేసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్బంగా శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో రైతులకు ఎరువుల సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, లీ రోడ్డు నుంచి ఉన్న గుంతల సమస్యలను పరిష్కరించాలన్నారు. యశ్వంత రావు పేట - శేకల్ల కాలువలో పేరుకోపోయిన చెత్త ను తొలగించాలని, గంగాపూర్ - యశ్వంత్ రావు పేట ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని, బుగ్గారం ఊర చెరువు మత్తడి నిర్మించాలని, బుగ్గారం లో శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రానికి భూమి కేటాయించాలని ఇలాగే మరికొన్ని సమస్యలను పరిష్కారం కోసం వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బండారి సత్తన్న, ఓబిసి మోర్చా అధ్యక్షులు గుంటి ఐలెన్, కప్పల మల్లేష్, సుంకం ప్రశాంత్, బూత్

# గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కౌంటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నీళ్లను రైతాంగానికి అందించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



**భువనగిరి, ఆగష్టు 22(ప్రభాత సూర్య):** రాయగిరి పరిధిలోని గచ్చుబాయి దగ్గర జాతీయ రహదారి రోడ్డును కటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నుండి నీళ్లు రావడానికి తీసిన కాల్వను పూర్తిచేసి భువనగిరి మండల పరిధిలోని గ్రామాల చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టు కాలువ నీళ్లు పోవడానికి గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న ప్రాంతాన్ని సిపిఎం నాయకత్వం, రైతులతో కలిసి పరిశీలన చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రాజెక్టు నుండి భువనగిరి మండలంతోపాటు వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించడానికి ప్రధాన కాలువ పూర్తి అయి రెండు, మూడు సంవత్సరాలు గడుస్తున్న భువనగిరి ప్రధాన జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేసి కాలువ నుండి కింది భాగం నీళ్లు పోవడానికి ఎందుకు ప్రశ్నించారు. రోడ్ కటింగ్ పనులు రెండు సంవత్సరాల నుండి ఎందుకు పూర్తి కావడం లేదని మూడు నెలల్లో పూర్తి చేస్తామన్న స్థానిక శాసనసభ్యులు హామీ ఎందుకు అమలు కావడం లేదని అన్నారు. జిల్లా అధికారులు, కాంట్రాక్టర్ ఎందుకు స్పందించి త్వరితగతిన పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి పెంచికల్ పహాడ్, రామకృష్ణాపురం, బాలంపల్లి, రామచంద్రపురం, చందుపట్ల, వీరవెల్లి, గౌస్ నగర్ గ్రామాలకు సంబంధించిన చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సూచించారు. నీరు వస్తే భూమి సాగులోకి వచ్చి రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు పనులు దొరుకుతాయని దాని ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలిపారు. ఇప్పటికైనా పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్ , మండల కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య , పెంచిలపహడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య , సిపిఎం నాయకులు , రైతులు కొండ మహేష్ , దోప్ప యాదగిరి, దోప్ప రాములు, కోట సోమయ్య, బీమర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ సచివాలయం ముట్టడి

బిజెపి నాయకుల అరెస్టులను ఖండించిన బిజెపి పార్టీ .మాజీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య,

**గట్టుప్పల్: ప్రభాతవార్త 22** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టిన సందర్భంలో, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలపై పోలీసులు ముందస్తు అరెస్టులు, అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండించబడింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ .మాజీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య మాట్లాడుతూ, "ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి చేసిన పోలీసులు అరెస్టులు, నిర్బంధాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజల కోసం, రైతుల కోసం, నిరుద్యోగుల కోసం పోరాటం ఆపబడదు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఎప్పటికీ ఆపలేరు" అని స్పష్టం చేశారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైన ఈ ప్రభుత్వం అవినీతికి, అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోంది. దీనిపై ప్రజా పోరాటం మరింత ఉధృతం అవుతుంది" అని హెచ్చరించారు.మాజీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శులు నాగులగాని శ్రీనివాసులు, ఇడం రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వీరమల్ల రాజు,మండల కార్యదర్శులు మొద్దు రమేష్, మదగాని బిక్షం, బూతు అధ్యక్షులు పగిల్ల శంకర్, కట్ట యాదగిరి, మండల నాయకులు కుండె శ్రీశైలం, కుండె రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మండల గౌడ సంఘం నూతన కమిటీ



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి..**వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి మండల గౌడ సంఘంనూతన కమిటీ ని ఏర్పాటు చేశారు మండల గౌడ సంఘం అధ్యక్షునిగా తిరుపతయ్య గౌడ్.ఉపాధ్యక్షులుగా కాటమోని శరత్ గౌడ్, కె.ఖాసీం గౌడు ప్రధాన కార్యదర్శిగా జి.అశోక్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. రవీందర్ గౌడ్. కోశాధికారి కాట గౌని శ్రీనివాస్ గౌడ్, గౌరవాధ్యక్షులు గా బి.శ్రీనివాస్ గౌడ్ ఆర్. రాములు గౌడ్. సంఘం సలహాదారులు అర్. సూర్యం గౌడ్ను ఎన్నుకున్నారు.అనంతరం వనపర్తి మండల యూత్ అధ్యక్షుడు గా బాధ గౌని సురేష్ గౌడ్. వనపర్తి మండల యూత్ గౌడ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ గంగాధర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన మండల కమిటీకి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు జిల్లా గౌడ సంఘం తరపు నుండి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులు పి.నరసింహ గౌడ్, ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు. సంగమేశ్వర గౌడ్, కె.కృష్ణ గౌడ్. ప్రధాన కార్యదర్శి... రామన్ గౌడు ,,, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజు గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కల నరేందర్ గౌడ్,, జాయింట్ సెక్రెటరీ లు తిలకేశ్వర్ గౌడ్,కొండ శ్రీనివాస్ గౌడ్,మీడియా కన్వీనర్ సారే పురేందర్ గౌడ్. వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల వినోద్ గౌడ్, వనపర్తి మండలం సభ్యులు తిరుపతయ్య గౌడ్ అశోక్ గౌడు రాములు గౌడ్ శరత్ గౌడ్,రవీందర్ గౌడు మండల సభ్యులు పానగల్ మండల సభ్యులు రాజవర్ధన్ గౌడ్ ,,శరత్ గౌడ్ అకీ రమేష్ గౌడ్ గంగాధర్ గౌడ్. కాటమను శ్రీనివాస్ గౌడ్. అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అంతంపేటలో గ్రామపంచాయతీ నిర్మాణంపై వివాదం

గ్రామపంచాయతీ స్థలంలోనే గ్రామపంచాయతీ బిల్డింగ్ కట్టాలని గ్రామస్తుల డిమాండ్

వివాదాలకు దారి తీయకుండా సంబంధిత అధికారులు విచారణ జరిపి గ్రామపంచాయతీ బిల్డింగ్ కట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు



**గట్టుప్పల్ ప్రభాత సూర్య 22** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామంలో గ్రామసభ ఆగస్టు 22న గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో 2025 పనుల జాతర ప్రారంభోత్సవం, అలాగే కొత్తగా చేపట్టే భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉండడంతో, కొత్త భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు ఈజీఎస్ పన్ను నుండి మంజూరు అయ్యాయి. అయితే, ఈ నిర్మాణం ఎక్కడ జరగాలి అన్న దానిపై గ్రామంలో విభేదాలు మొదలయ్యాయి. గ్రామంలోని కొంతమంది రాజకీయ నాయకులు, తమకున్న లాభాల కోసం పాత భవనాన్ని వదిలేసి కొత్తచోట నిర్మించాలని ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, గ్రామ ప్రజలలో 80 శాతం మంది "గ్రామపంచాయతీ పాత భవనం ఎక్కడైతే ఉందో, అదే ప్రదేశంలో పునర్నిర్మాణం జరగాలి" అని స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ త్రిపాఠి మేడం, ఆర్డీవో, ఎంపీడీవో వంటి సంబంధిత అధికారులను విచారణ జరిపి ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి, పాత భవనం ఉన్న ప్రదేశంలోనే కొత్త గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని కోరుతున్నారు.

## సంస్థాన్ లో ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు





చిరంజీవి అభిమాన, సేవాసమితి అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్(సూర్య) ఆధ్వర్యంలో

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 22 (ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మ విభూషణ్, జాతీయ ఉత్తమ నటుడు, మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా చౌరస్తాలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, కేక్ కట్ చేయించి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్, (సూర్య), మాట్లాడుతూ చిరంజీవి బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసి ఎంతోమంది అనారోగ్యాలకు రక్తదాన శిబిరాలు నిర్వహించారని, ఎంతోమంది పేదలకు మేలు చేశారని తెలియజేశారు.ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూసరి నారాయణ గౌడ్, సురపెల్లి శివాజీ, దూసరి వెంకటేష్ గౌడ్, సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, పల్లె ఆనంద్ గౌడ్, రాసాల ఆంజనేయులు సాగర్, ఓరుగంటి లింగస్వామి, బద్దం లింగస్వామి(స్టాలిన్), రిపోర్టర్ సికిలమెట్ల ప్రభాకర్, సింగం కృష్ణ, చిలివేరు శంకర్, జనగాం నరసింహ్మా, వడ్డేపల్లి రాములు, గొల్లూరి మహేష్, రాపర్తి బిక్షం గౌడ్, చెరుకుపల్లి నారాయణ, అభిమానులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 28న జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 22(ప్రభాత సూర్య):** భారతీయ జనతా పార్టీ మండల పదాధికారుల సమావేశం బిజెపి మండలాధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందినందుకు నిరసనగా, మండలంలోని స్థానిక సమస్యలైన సాగునీరు, లింకు రోడ్లు, ఇతరత్రా సమస్యలపై ఈనెల 28న సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టబోతున్నామని దానికోసం మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మండల పదాధికారులు జిల్లా పదాధికారులు శక్తి కేంద్ర ప్రబారీలు ప్రముఖులు భూత్ అధ్యక్ష,కార్యదర్శులు మరియు సీనియర్ నాయకులందరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,భాస్కర నరసింహ,వంగరి రఘు,దాసోజు వెంకటాచారి, బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్, నందగిరి జగత్ కుమార్, ఎలిజాల శీను, కట్కూరి వెంకటేష్ గౌడ్, బద్దం యాదయ్య గౌడ్, గూడూరు మంజునాథ్ రెడ్డి, సుర్వి లింగస్వామి గౌడ్, గంజి సునీల్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గట్టుప్పల్ వార్త' 29వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



**గట్టుప్పల్: ప్రభాతవార్త 22** స్థానికంగా వెలువడుతున్న 'గట్టుప్పల్ వార్త' పత్రిక 29వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను చండూర్ సిఐ ఆదిరెడ్డి గారు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల స్వరాన్ని అధికారులకు చేరవేయడంలో స్థానిక పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చండూర్ వార్త టౌన్ రిపోర్టర్ గంట శ్రీనివాసులు , చండూర్ రూరల్ రిపోర్టర్ మాధగోని అంజనేయులు, గట్టుప్పల్ వార్త రిపోర్టర్ సిద్ధగోని మహేష్, సల్వోజు రామలింగ చారి, కాటేపాక శంకర్, తదితరులు , పాల్గొన్నారు.

## సీనియర్ టీడీపీ నాయకుడు కానుగుల యాదగిరికి నివాళులు



గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కానుగుల యాదగిరి గారు కన్నుమూసిన విషయం తెలుసుకున్న మాజీ చండూర్ జడ్పీటిసి సభ్యులు కర్నాటి వెంకటేశం ఆయన నివాసానికి వెళ్లి మృతదేహాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తేరట్‌పల్లి మాజీ ఎంపిటిసి సభ్యుడు గొరిగె సత్తయ్య, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, పున్న కిషోర్, గుర్రం కొండయ్య, వెంకటయ్య తదితర గ్రామ నాయకులు పాల్గొని కానుగుల యాదగిరి శ్రద్ధాంజలి ఘటించారు.

## శాగ చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన కైరెంకొండ అశోక్



**చౌటుప్పల్.ఆగస్టు 22. ప్రభాత సూర్య** భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా చౌటుప్పల్ కు విచ్చేసిన శాగ చంద్రశేఖర్ రెడ్డిని, చౌటుప్పల్ మండల రూరల్ ఇన్చార్జిగా నియమితులైనటువంటి శివకృష్ణ లను భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షులు కైరం కొండ అశోక్ శాలువాలతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.త్వరలో రాబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు దూడల భిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య, కట్ట కృష్ణ,భాతరాజు వెంకటేశం, వినయ్ రెడ్డి లు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్థానిక వ్యాపారస్తులను నమ్మి ఉపాధి కల్పించండి

- చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్




**చౌటుప్పల్. ఆగస్టు 22. ప్రభాత సూర్య:** ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారని చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ ఆరోపించారు. ఓయూ జెఎసి పిలుపుమేరకు "మార్వాడి గో బ్యాక్" అనే నినాదంతో చౌటుప్పల్ పట్టణంలోని వ్యాపారస్తులు శుక్రవారం పాటించిన బంద్ లో చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి మార్వాడీలు పాన్ బ్రోకర్ పేరుతో ప్రవేశించి,నేడు వారు పెద్ద పెద్ద జువెలరీ షాప్ లను నడిపిస్తూ,ఇక్కడ స్థానికంగా ఉండే స్వర్ణకార కుటుంబాల పోట్ట కొడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు.మాకు చేతిలో పని లేకుండా పోయిందని,పోనీ వారి షాపులలో పని చేద్దామంటే మాకు ఎవరు పని ఇవ్వరని వాపోయారు. మార్వాడీలు ప్రజలను నమ్మించి తమ నగలను వారి షాపుల్లో కుదువ పెట్టుకొని చెప్పా పెట్టకుండా రాత్రికి రాత్రి జెండా ఎత్తేసిన సంఘటనలు రాష్ట్రం వ్యాప్తంగా ఎన్నో చోటు చేసుకుంటున్నాయన్నారు.ఇప్పటికైనా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్వాడీలు చేస్తున్న మోసాలను గమనించి,స్థానికంగా ఉండే మన స్వర్ణకారులకు పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు సుంకోజు సంపూర్ణ చారి, సభ్యులు వెంకటాచారి, ,దాసోజు భిక్షమాచారి, మారోజు పాండు, చొల్లేటి శ్రీను, మల్లికార్జున్, ప్రదీప్, నగేష్, రామాచారి, నరసింహచారి, కృష్ణ, పాండు, సిహెచ్. బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో "మార్వాడి గో బ్యాక్" ర్యాలీ

-చౌటుప్పల్ లో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించిన వ్యాపారస్తులు...
-మార్వాడీల వ్యాపార విస్తరణతో స్థానిక యువత ఉపాధి కోల్పోతున్నారు....
-చౌటుప్పల్ క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యామ్,మాజీ అధ్యక్షులు తడక నరసింహ నేత





**చౌటుప్పల్.ఆగస్టు 22. ప్రభాత సూర్య :** ఓయూ జెఏసి పిలుపుమేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "మార్వాడి గో బ్యాక్" నినాదంతో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. "మార్వాడి వ్యాపారి హటావో తెలంగాణ వ్యాపారి బచావో" అంటూ ఓయూ జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్థానిక వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. మార్వాడి వ్యాపారాల కారణంగా తమ జీవనం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తూ పట్టణ కేంద్రంలో స్థానిక వ్యాపారస్తులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాత్ అసోసియేషన్ కర్నాటి శ్యామ్, మాజీ అధ్యక్షులు తడక నరసింహ నేత లు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పూర్తిగా వ్యాపారస్తులు మార్వాడీలు కావడంతో తమ జీవనోపాధి దెబ్బతిన్నాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా స్థానికులమైన తాము వ్యాపారాలను నమ్ముకుని జీవిస్తున్నామని అన్నారు. మార్వాడిల వల్ల తమ జీవనం ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మునుముందు తమ వ్యాపారాలు కొనసాగుతాయా లేవో నన్న నమ్మకం కూడా కలగడం లేదని వాపోయారు . జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్ అనే నినాదంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్వచ్ఛందంగా స్థానిక వ్యాపారులంతా షాపులను బంద్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. మార్వాడీలు స్థానికంగా తమ వ్యాపార కేంద్రాలను విస్తరింప చేయడంతో స్థానిక వ్యాపారులు,చిన్న కూలి కార్మికుల జీవనోపాధి క్షీణిస్తుందని తెలిపారు. ఆహార ఉత్పత్తులు సరుకుల కల్తీ దందాలో 97 మార్వాడీలే ఉన్నారని ఆరోపించారు. మార్వాడీల విస్తరణతో స్థానిక యువత ఉపాధి కోల్పోతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో మార్వాడి వ్యాపారులు పెద్ద ఎత్తున వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వంటి అనేక రంగాలలో పట్టు సాధించడంతో స్థానికులకు నష్టం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మార్వాడీలు తెలంగాణ పల్లెల్లోకి చొరబడి స్థానిక వ్యాపారుల ఉపాధిని దెబ్బతీయకుండా కోరారు. ఈ కార్యక్రమంలో క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యాం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్, గౌరవ అధ్యక్షులు జిల్లా చంద్రయ్య, ఉపాధ్యక్షులు పులిపాటి చిరంజీవి, సహాయ కార్యదర్శి పున్న రామకృష్ణ, కోశాధికారి మసనం యాదగిరి, కార్యవర్గ సభ్యులు బాష్పాల జగదీష్, గంజి రవి, రావుల ముత్యాలు, ఇమ్మడి కిషోర్, గోశిక స్వామి, పున్న సత్యనారాయణ, పిల్లలమర్రి అశోక్, జిల్లా బిక్షం, హరి శంకర్, పెద్దగోని రమేష్, వ్యాపారస్తులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకుందాం





-నిర్వాహకులు పోలీసు సూచనలను తప్పక పాటించి సహకరించాలి...
-మట్టి గణపతి గ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడుకుందాం....
-గణేష్ నిమజ్జన సమాచారాన్ని పోలీసులకు ముందుగానే తెలపాలి...
-అత్యవసరమైతే డయల్ 100 సమాచారం అందించండి...
-నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...
-పోలీసుల నిరంతర నిఘా తప్పకుండా ఉంటుంది...
-బి.ఆర్.కే కన్వెన్షన్ హాల్లో శాంతి కమిటీ సమావేశం...
-అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి,సీఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్. ఆగస్టు 22. ప్రభాత సూర్య :** అందరి సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, సజావుగా జరుపుకుందామని ఎస్.ఓ.టి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బి.ఆర్.కె ఫంక్షన్ హాల్ నందు గణేష్ పేస్టివల్ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, పట్టణ ప్రజలు, పుర ప్రముఖులతో శాంతి కమిటీ సమావేశను చౌటుప్పల్ పోలీస్ ఉన్నతాధికారులు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.ఓ.టి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్, ఎస్సైలు ఉపేందర్రెడ్డి, అజయ్ భార్గవ్, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య, మండల ప్రజా ప్రతినిదులు, పోలీసు సిబ్బంది కలిసి శాంతి సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి గణేష్ నిర్వాహకులకు పలు సూచనలను చేశారు. లిలి గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలి...1.డి.జేలకు ఎలాంటి అనుమతులు లేవు పూర్తిగా నిషేధమని తెలిపారు. మండపం వద్ద విధ్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షం సందర్భంగా మండపంపైన పాల్దిన్ కవర్లను వాడాలని సూచించారు. రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేసి ప్రజలకు నిద్ర భంగం కలగకుండా చూడాలని తెలిపారు. బలవంతంగా వసూలు చేయరాదు. గణేష్ మండపాలను ఎవరికి,ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను. 3.గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై" ఈవ్ టీజింగ్" జరుగకుండా చూడవలెను. 4.ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె / డి.జె మిక్సర్స్ / హైఫిడిలిటి ( హైఫై ) సౌండ్సిస్టమ్ ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రతలు వహించాలి. కొద్ది మంది ఇండ్లలో గుండె జబ్బులు గలవారు, బి.పి గలవారు, వయసు పైబడిన వృద్దులు ఉంటారు. చదువుకునే విద్యార్థులకు ఆటంకము కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సౌండ్ 12 డిసైబెల్స్ దాటి ఉండరాదు. 6.రాత్రి 10-00 గంటలకు " లౌడ్ స్పీకర్లు" ఆఫ్ చేయాలి. ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి. లేని యెడల చట్టరిత్య చర్యలు తీసుకొనబడును. 6.డి.జే లు పూర్తిగా నిషేదం... మైక్ పర్మీషన్ కోసం సంబంధిత ఏసీపీ, సీఐ లని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి. 7.విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. 8.ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా డయల్ 100 కు ఫోన్ చేయగలరు. 9.ప్రతీ గణేష్ మండపం వద్ద ఉదయం వేళలో, రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్లను మండపాల వద్ద ఉంచవలెను.పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతీసారి కనబడవలెను. మండపము దగ్గర అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోనవలయును. 10.ప్రతి గణేష్ మండపాల దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. 11." అపరిచిత " వ్యక్తుల గూర్చి సమాచారం తెలియజేయాలి. 12.మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి. 13.గణేష్ మండపం మొక్క పూర్తి వివరములు, నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకు వెళ్తారనే సమాచారంను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేయాలి. 14.గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను . ( పై భాగంలో రేకులు, ప్లాస్టిక్ కవర్లతో ఏర్పాటు చేయాలి. వర్షపు నీరులోపలికి రాకుండా ఉండడం కోసం ) 15.గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే వేదిక చాలా బలంగా ఉండేటట్లు చూసుకోవాలి.మేకలు, ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి. 16.గణేష్ మండలి వద్ద పూజా కార్యాక్రమంలో " క్యూ"పద్దతి పాటించాలి. "బారికేడ్లను" విధిగా ఏర్పాటు చేసుకోవాలి.17. ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరుతో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి.పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఫ్లగ్గెట్లను మాత్రమే వాడాలి. 18.గణేష్ మండళ్ల వద్ద ఏప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి,ఫైర్ బాల్స్ సమకూర్చుకోవాలి. 19.యువకులు కోపతాపాలకు వెళ్లకుండా " సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి. 20.ఎటువంటి పుకార్లను నమ్మరాదు. 21.ప్రజలకు అసౌకర్యం కలుగకుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడుతుంది. 22.సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను విధిగా వ్రాసి పెట్టుకోవాలి . 23.వీలైనంతవరకు తక్కువ ఎత్తుగల మట్టి విగ్రహాలను వాడి ప్రోత్సాహించండి. పర్యావరణాన్ని కాపాడండి. 24. నిర్వాహకులు మండపాల దగ్గరకు పూజకు వచ్చే భక్తులకు క్యూ పద్ధతి పాటించేలా చూసుకోవాలి. 25. గణేష్ భక్తులు, నిర్వాహకులు మద్యపానానికి దూరంగా ఉండాలి 26. గణేష్ మండపాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు స్థానం ఇవ్వరాదు 27. గణేష్ నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ గణేష్ నిమజ్జన రథాన్ని క్యూలో ఉండేలాగా చూసుకోవాలి. 28. గణేష్ నిమజ్జనం రోజు వీలైనంత వరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవడం మంచిది 29. ఎక్కువ జన సమూహం ఉన్నప్పుడు దొంగతనాలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నిర్వాహకులు జాగ్రత్త వహించాలి.30. గణేష్ నిమజ్జనం రోజు భక్తి భావంతో మెలగాలి. 31. నిమజ్జనం రోజు వారి వారి అనుకూలాను సారం బావులు, చెరువులు, కాలువలలో గణేష్ విగ్రహం నిమజ్జనం చేసేటప్పుడు పెద్దలు, ఈత వచ్చిన వారు ఉండాలి. 32. గణేష్ నిమజ్జనం రోజు చిన్నపిల్లలను తీసుకు వెళ్ళకుండా, పెద్దవాళ్లు వెళ్లి జాగ్రత్తగా ఇంటికి చేరుకోవాలి. 33. కొన్ని గ్రామాలలో చెరువులలో పూడికలు తీసిన వల్ల లోతు ఎక్కువగా ఉంటుంది అక్కడ అన్ని జాగ్రత్తలు పాటించాలి. 34. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 35. నిమజ్జనం చేసేటప్పుడు నదులు, చెరువులు, కుంటల వద్ద ఎవరు కూడా విన్యాసాలు చేయకుండా సెల్ఫీ ఫోటోలు దిగవద్దు. 36. వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకు వెళ్ళేటప్పుడు ఆ రోడ్డు మార్గాన్ని జాగ్రత్తగా ఒకసారి చెక్ చేసుకోండి. పోలీసు వారు సూచించిన పై నిబంధనలు గణేష్ మండప నిర్వహకులు పాటించి పోలీసు వారికి సహకరించాలని, గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని,ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధ కుమార్ లు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెూటల్ యజమానులు పరిశుభ్రతను పాటించాలి

తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి

**తుర్కయంజాల్, ఆగస్టు 22, ప్రభాత సూర్య:** హెూటల్ యజమానులు పరిశుభ్రతను పాటించాలని లేని యెడల జరిమానా విధిస్తామని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధిలోని తుర్కయంజాల్ మన స్వాగత్ హెూటల్ లో మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనీఖీలు నిర్వహించి పలువురికి జరిమానాలు విధించారు. ఈ సందర్భముగా మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి మట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని హెూటల్ లో పరిశుభ్రతను పాటించాలని లేని యెడల జరిమానా తప్పదని హెచ్చరించారు. అదే విధంగా ప్లాస్టిక్ కవర్లను సైతం వినియోగించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారి వనిత,జవాన్ రవిచంద్రర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కానుగుల యాదగిరికి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 22** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కానుగుల యాదగిరి గ గురువారం (21-08-2025) నాడు స్వర్గస్తులయ్యారు. ఆయన మృతి పట్ల స్థానిక ప్రజలు, రాజకీయ వర్గాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. యాదగిరి పార్థివదేహం వద్ద పార్టీ జెండా కప్పి, పుష్పగుచ్ఛాలు సమర్పించి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గ్రామానికి, పార్టీకి విశేషమైన సేవలు అందించిన యాదగిరి మృతి పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

## ఉపాధ్యాయ మహా ధర్నాను జయప్రదం చేయాలి

-టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి
-టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమత



**చౌటుప్పల్.ఆగస్టు 22. ప్రభాత సూర్య:** ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నా కార్యక్రమాన్ని అందరు పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి వెంకట్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 23న చలో హైదరాబాద్ మహాదార్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నిర్వహించిన మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమత లు పాల్గొని మాట్లాడుతూ... విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలైన ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.40 మంది విద్యార్థులు మించిన పాఠశాలలకు తరగతికి ఒక టీచర్ ను నియమించాలన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి నివేదికను వెలువరించి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు చర్చలకు పిలిచి 50% ఫిట్మెంట్తో పిఆర్సి అమలు చేయాలన్నారు.నగదు రహిత వైద్యం ఉపాధ్యాయులందరికీ అందుబాటులోకి తీసుకురావాలిని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని తెలిపారు. మోడల్ స్కూల్ టీచర్లకి 010 హెడ్ కింద ప్రతినెల మొదటి తారీఖున జీతం ఇవ్వాలన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్ ఉపాధ్యాయులకు బేసిక్ పే వర్తింపజేయాలిని, సమ్మె కాలపు వేతనం ఇవ్వాలన్నారు. రెసిడెన్షియల్, కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ టీచర్లు అందరికీ హెల్త్ కార్డ్స్ జారీ చేయటంతో పాటు బకాయి పడిన డిఏలు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వారా ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీఈవో, జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమత, జిల్లా కోశాధికారి బి. ముత్యాలు, టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కె శ్రీను, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం , డి టి ఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శారద , ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల శాఖ కన్వీనర్ జగన్ , సీనియర్ నాయకులు ఆర్ వెంకటేశ్వర్లు, నరేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


## కనకదుర్గ కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బాలింగ్ గౌతమ్ గౌడ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ బస్ బాడీ వద్ద గల కనకదుర్గ కాళీమాత ఆలయ ముఖ్య సలహాదారులు బాలింగ్ గౌతమ్ గౌడ్ కనకదుర్గ కాళీమాత ఆలయంలోని కనకదుర్గ, కాళీమాత, ఆధిపరాశక్తి అమ్మవార్లను కుటుంబసమేతంగా దర్శించు కోని వడి బియ్యం సమర్పించడం జరిగింది, ఈకార్యక్రమంలో నమస్తే శేరిలింగంపల్లి ఎడిటర్ పుట్ట వినయ్ కుమార్ ,కనకదుర్గ కాళీమాత రిజిస్టర్ ఆలయ కమిటీ అధ్యక్షులు ( చేర్మెన్ ) రాచమళ్ళ కృష్ణ గౌడ్, రాజ్, ఆలయసలహాదారులు ఏకాంత్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బాబు, సాయికుమార్ యాదవ్, రేఖ, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడి గో బ్యాక్

వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా షాపులు బందు



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 22( ప్రభాత సూర్య):** ఓయూ జెఏసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్, నినాదంతో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా షాపులు బంధు నిర్వహించిన వ్యాపారస్తులు.ఈ సందర్భంగా వర్తక సంఘం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో గ్రామాలలో పూర్తిగా వ్యాపారస్తులు మార్వాడీలు కావడంతో ఎన్నో సంవత్సరాలుగా స్థానికులమైన మేము వ్యాపారాలని నమ్ముకుని కొనసాగిస్తున్నామని అన్నారు.వీరి వల్ల మా జీవనం ప్రశ్నార్థకంగా మారిందని మునుముందు తమ వ్యాపారాలు కొనసాగుతాయా లేవో నన్న నమ్మకం కూడా కలగడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తకసంఘం, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చిరు-బాబీ మరో సినిమా.. అఫీషియల్ పోస్టర్ రిలీజ్



'భోళా శంకర్' వచ్చి రెండేళ్లు దాటిపోయింది. ఆ సినిమా ఫలితం వల్ల ఆలోచనలో పడిపోయిన చిరంజీవి రూట్ మార్చారు. 'విశ్వంభర' మొదలుపెట్టారు. అయితే ఇది భారీ బడ్జెట్ చిత్రం కావడంతో లేట్ అవుతూ వస్తోంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలోనూ ఓ చిత్రం చేస్తున్నారు. దీనికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అలానే శ్రీకాంత్ ఓదెలతోనూ ఓ మూవీ కమిట్ అయ్యారు. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ కన్ఫర్మ్ చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లో చిరు సినిమాలు చేస్తున్నారు గానీ సరైన ఫలితాలు రావట్లేదు. ఈ క్రమంలోనే వచ్చి మంచి కమర్షియల్ హిట్ అయిన సినిమా 'వాల్తేరు వీరయ్య'. ఈ చిత్రానికి బాబీ దర్శకుడు. ఇప్పుడు మరోసారి చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ బాబీ అందుకున్నాడు. యష్ 'టాక్సిక్', దళపతి విజయ్ 'జననాయగన్' చిత్రాల్ని నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్.. చిరు-బాబీ కొత్త చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. 'మెగా 158' పేరుని ఈ ప్రాజెక్టుకి వర్కింగ్ టైటిల్‌గా నిర్ణయించారు. నెత్తురు-గొడ్డలిని పోస్టర్‌లో చూపించారు. చూస్తుంటే ఇది యాక్షన్ మూవీలా అనిపిస్తుంది. మరి షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతారు. హీరోయిన్, సంగీత దర్శకుడు ఎవరనేది త్వరలో వెల్లడిస్తారేమో?

# విద్యాబాలన్‌పై అలాంటి ముద్ర.. అదెంతవరకు న్యాయం?



"సినిమా అంటే ఒక సెలబ్రేషన్. కమర్షియాలిటీ కూడా. అయితే ఈ తరహా చిత్రాలతో పాటు ఒక్కొక్కసారి మనల్ని ఆలోచింపజేసే 'పరదా'లాంటి చిత్రాలు కూడా రావాలి. 'పరదా' చాలా కొత్త కథ. నిజాయితీగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఫ్యామిలీస్‌తో కలిసి చూడాల్సిన సినిమా ఇది" అని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అన్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, సంగీత, దర్శన, రాజేంద్రప్రసాద్, రాగ్ మయూర్ ఇతర కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'పరదా'. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్ అండ్ డీకే సపోర్ట్‌తో 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మించిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో అనుపమా పరమేశ్వరన్ చెప్పిన సంగతులు.

**కనెక్ట్ అయ్యా..**

'పరదా'లాంటి కథలు తెలుగులోనే కాదు... భారతీయ సినిమాలోనూ చాలా అరుదు. ఈ తరహా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో కూడిన కథ నా దగ్గరకు రాలేదు. అందుకే దర్శకుడు ప్రవీణ్ కథ చెప్పినప్పుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. 'పరదా' ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరైనా ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది సక్సెస్‌గా భావిస్తాను.

# పరువాలతో కైపెక్కిస్తున్న ప్రియాంక జవాల్కర్



# 'వార్ 2' చూడలేదు.. 'కూలీ'కి వెళ్దామంటే ఓకే చెప్పాను



నారా రోహిత్ హీరోగా నటించిన 'సుందరకాండ' చిత్రం ఆగస్టు 27న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో తన మూవీ ప్రమోషన్స్ కోసం ఆయన పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కూలీ, వార్2 సినిమాలు చూశారా..? ఎలా ఉన్నాయంటూ ఆయన్ను ప్రశ్నించారు. ఈ సందర్భంలో రోహిత్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్ సినిమా విడుదలైతే తప్పకుండా తన కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ అభిమానులు చూస్తారు. అయితే, కొంత కాలంగా తారక్‌ను నందమూరి, నారా ఫ్యామిలీలు దూరంగానే ఉంచుతూ వస్తున్నాయి. వార్ 2 మూవీ విడుదల సమయంలో తారక్‌పై టీడీపీ ఎమ్మెల్యేనే భూతులతో విరుచుకుపడ్డాడు. అయితే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో వార్2 సినిమా చూశారా అని 'నారా రోహిత్'ని ప్రశ్నించారు. అందుకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. 'వార్ 2 సినిమా చూడలేదు. మా గ్యాంగ్ అంతా కూలీ సినిమా చూద్దాం అన్నారు. అప్పుడు నేనూ కూడా 'కూలీ' కోసమే వెళ్లాను. సినిమా అక్కడక్కడ నచ్చింది. ఓవరాల్‌గా పర్వాలేదు. వార్2 చూడలేదు. కానీ, సమయం దొరికితే తప్పకుండా చూస్తాను.' అని అన్నారు. అయితే, ఇక్కడ నారా రోహిత్‌ను నెటిజన్లు తప్పుబడుతున్నారు. మొదట కుటుంబ సభ్యుల సినిమాకు ప్రాధాన్యత ఇవ్వాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు. తారక్‌తో తనకు మంచి స్నేహం ఉందని నారా రోహిత్ అన్నారు. ఎక్కడైనా తాము ఎదురైతే మంచిగానే మాట్లాడాతుమాన్నారు. కానీ, పెద్దగా ఫోన్స్‌లలో మాట్లాడుకోవడం వంటివి మాత్రం లేవన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.